శివాజీ జీవితం యువతకు ఆదర్శం

● ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సొందర్భంగా మీర్‌పేట మున్సిల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపై ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఆమె పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, రవినాయక్, బొక్క రాజేందర్ రెడ్డి, కోఆప్షన్ పల్లె జంగయ్య, బీరప్ప, సాయి నాథ్ రెడ్డి, రాజ్‌కుమార్, బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

● బడంగ్‌పేటలో శివాజీ జయంతి కార్యక్రమానికి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పెద్ద బావి సుదర్శన్, సంతోషి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

● కందుకూరు: ఛత్రపతి శివాజీ జీవితం ఆదర్శమని బీఆర్ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి అన్నారు. యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

● ఆర్కేపురం: ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు ఉపేందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ సిరినగర్ కాలనీలో గణేశ్ మహరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ జయంతిని నిర్వహించారు.

● ఎల్బీనగర్: ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీకి నివాళులర్పించడంతో పాటుగా పలు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. చైతన్యపురిలోని శివాజీ పార్కు వద్ద ఉన్న శివాజీ మహరాజ్ విగ్రహానికి పూల మాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైతన్యపురి శివాజీ విగ్రహం వద్ద నుంచి చైతన్యపురి వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, దాసరి మల్లేశం, పవన్, శివ, రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలోని శివాజీ పార్కులో శివాజీ జయంతిని నిర్వహించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు.

● నాగోల్, జైపురికాలనీలోని హనుమాన్ దేవాలయంలో శివాజీ మహరాజ్ టీమ్ ఆధ్వర్యంలో శివాజి జయంతిని నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త కార్యక్రమానికి హాజరై శోభాయాత్రను ప్రారంభించారు.

● సైదాబాద్: ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకుని బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి రమన్‌సింగ్ ఆధ్వర్యంలో సోమవారం శోభాయాత్రను నిర్వహించారు. సైదాబాద్ బస్తీ నుంచి సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌పై ఉన్న శివాజీ విగ్రహం వరకు శోభయాత్రను నిర్వహించారు. శోభాయాత్రకు సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్జీ, కొత్తకాపు రవీందర్ రెడ్డి, కొరుడు భూమేశ్వర్ హాజరయ్యారు.

చందన చెరువు కట్టపై ఛతపతి శివాజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, బీజేపీ నాయకుడు దాసరి మల్లేశం


కందుకూరు మండల కేంద్రంలో నవతరం యూత్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు

శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, తదితరులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ప్రైవేటుకు దీటుగా ఉత్తీర్ణత సాధించాలి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ ఇచ్చిన వరల్డ్ విజన్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదువుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. వరల్డ్ విజన్ సంస్థ ప్రతినిధులు కృష్ణ, విజయ్‌కుమార్, మల్లోజు రవి, ప్రకాశ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వేసవి కాలంలో ఇబ్బందులు రాకుండా చూడాలి

అధికారుల సమీక్ష సమావేశంలో వివరాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, ఫిబ్రవరి 19 : రంజాన్ పండుగ, వేసవి కాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన అంశాలపై సోమవారం జీహెచ్ఎంసీ, జల మండలి అధికారులతో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రంజాన్ పండుగ, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పనులను సకాలంలో పూర్తిచేయటమే కాకుండా పనుల్లో నాణత్యా ప్రమాణాలను పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

టీఆర్ఎస్ఎంఏ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 19 : రంగారెడ్డి జిల్లా తెలంగాణ రికాగ్నైస్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (టీఆర్ఎస్ఎంఏ) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 17వ తేదీన గాయత్రీనగర్‌లోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్ధాల బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా గుల్వాని, కోశాధికారిగా మల్లెల శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేశ్‌రావు, కోశాధికారి రవీందర్‌రెడ్డి సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు బొల్ల శ్రీకాంత్, పల్లె వినయ్ కుమార్, మూర్తి, వెంకటయ్య చారి, జోసఫ్, అనంత లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా శ్యామలాదేవి రెండో వార్షికోత్సవం

సైదాబాద్, ఫిబ్రవరి 19 : సైదాబాద్ జీవన్ జ్యోతి సంఘంలో కొలువైన శ్రీజయదుర్గా దేవి ఆలయంలో సోమవారం శ్యామలాదేవి (మాతంగి) నవరాత్రి రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవి లత కొంపెల్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో జీవితంలో పయనించినప్పుడే సంపూర్ణంగా కొనసాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్టీ కొరుడు అమరేశ్వర్, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, భూమేశ్వర్, డాక్టర్ రాజశేఖర్, శ్యామ్, సునీల్, యమన్ సింగ్ పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవి లత ,ఆలయ ఫౌండర్, ట్రస్టీ అమరేశ్వర్

పశువుల గర్భ కోశ వ్యాధుల నివారణకు చర్యలు

రైతులకు మందులను పంపిణీ చేస్తున్న పశువైద్యులు

కందుకూరు. ఫిబ్రవరి 19 : పశువులకు సోకే గర్భకోశ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల పరిధిలోని రాచులూరు పశువైద్య వైద్యుడు సైన్ షేక్, లేమూరు వైద్యురాలు సంధ్యారాణి తెలిపారు. వావిళ్ల కుంట, తండా, బేగరికంచె గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. సిబ్బంది సామయ్య, రమేశ్,లింగం,శివకుమార్,కృష్ణ, యాదయ్య,నర్సింహ రైతులు పాల్గొన్నారు.

చదవడం వాయిదా వేస్తే ఫలితాల్లో వెనుకంజే

విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంఈవో కృష్ణయ్య, తదితరులు

చంపాపేట, ఫిబ్రవరి19: చదవడం వాయిదా వేస్తే ఫలితాల్లో వెనుకంజ తప్పదని సరూర్‌నగర్ మండల ఎంఈఓ కృష్ణయ్య అన్నారు. సోమవారం చంపాపేటలోని మంద యాదవ రెడ్డి గార్డెన్‌లో సరూర్‌నగర్, బాలాపూర్ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివే 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు స్కిల్స్‌పై అవగాహన సదస్సు ఎంఈఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం ఏ ఒక్కరి సొంతం కాదన్నారు. పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కనకయ్య గారి గోవర్ధన్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు నారాయణ గౌడ్, మండల బాధ్యులు రాజేశ్వర్‌రెడ్డి, నవీన్, మధుకర్‌రెడ్డి, విజయసాగర్, రాష్ట్ర బాధ్యులు అనంతరెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఏడు ఫిర్యాదులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం మొత్తం ఏడు ఫిర్యాదులు అందాయి. జోనల్ కమిషనర్ కార్యాలయంలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. అందిన ఫిర్యాదులలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి మూడు , జలమండలికి సంబంధించి 1, శానిటేషన్ రెండు, ఇంజినీరింగ్ విభాగం నుంచి 1 ఫిర్యాదులు అందాయి. వాటిని సంబంధిత అధికారులకు పంపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డితో కలిసి మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

కందుకూరు. ఫిబ్రవరి 19 : ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి నివాసంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పట్టం కట్టారని వారికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 2 గ్యారంటీలను అమలు చేశామని, మరో రెండు హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతామని చెప్పారు. అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తానని పేర్కొన్నారు. గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దెబ్బడగూడ మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు క్రిష్ణనాయక్, అందుగుల సత్యనారాయణ, రాఖేశ్‌గౌడ్, నిరంజన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏసీపీ కాశిరెడ్డికి

శుభాకాంక్షలు

వనస్థలిపురం డివిజన్ ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏసీపీ కాశిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందజేస్తున్న ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ చైర్మన్ జోగు రాములు తదితరులు.

వనస్థలిపురం, ఫిబ్రవరి 19 : వనస్థలిపురం ఏసీపీగా బాధ్యతలు తీసుకున్న కాశిరెడ్డిని రెడ్డి సంక్షేమ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు సంరెడ్డి భుజంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఆర్కేపురం, ఫిబ్రవరి 19 : పేదల ఆకలి తీర్చేందుకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి రోగులకు సహాయకులుగా వచ్చే వారికి సోమవారం అన్నదానం నిర్వహించారు. ఎవరైనా పుట్టిన రోజు వేడుకలతో పాటు ఇతర శుభ కార్యాలు చేసుకోవాలంటే రెడీ టూ సర్వ్ ఫౌండేషన్‌ను 9701295527కు సంప్రదించాలని కోరారు. లోరా, రాజ్, సోనియా నాయకుడు, ప్రకాశ్ యాదవ్, చందు ప్రవీణ్, జాన్, సరిత, ప్రభాకర్, నరేశ్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి,శివ పార్వతుల కల్యాణోత్సవం

మలక్‌పేట, ఫిబ్రవరి 19: మూసారాంబాగ్‌లోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం శ్రీవారి, శివ పార్వతుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం సామూహిక సుప్రభాత సేవతో ప్రారంభమైన ఉత్సవాల్లో, నాగదేవత వద్ద పరమేశ్వరుడికి, సుబ్రమణ్యస్వామికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం, హనుమంతుడికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ చైర్మన్ పూర్ణచందర్‌రావు, శారద దంపతులు, వీవీఎన్ హరీశ్, వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, కార్యదర్శి కుమార్ పురోహిత్‌ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు జ్వాల నర్సింహ పురోహితంలో అర్చకులు శ్రీవారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్ పూర్ణచందర్ రావు, శారద దంపతులు శ్రీవారికి, శివ పార్వతులకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, ఒడిబియ్యం సమర్పించారు.

శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీవారి కల్యాణం అనంతరం అమ్మవారి ఒడిబియ్యాన్ని భక్తులకు పంపిణీ చేస్తున్న పురోహితులు

అధిక సాంద్రత పద్ధతితో నాణ్యమైన దిగుబడులు

మాట్లాడుతున్న పత్తి పరిశోధన సంస్థ డైరెక్టర్ వై.జి ప్రసాద్

హయత్‌నగర్, ఫిబ్రవరి 19 : అధిక సాంద్రత పద్ధతిలో రైతులు నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని పత్తి పరిశోధన సంస్థ డైరెక్టర్ వై.జి ప్రసాద్ అన్నారు. హయత్‌నగర్‌లోని క్రీడా సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన అధిక సాంద్రత పద్ధతుల సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ పద్ధతిలో యాంత్రీకరణ, కలుపు యాజమాన్యం, పోషకాల యాజమాన్యం సులువుగా ఉంటుందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు సహకారం అందిస్తుందని తెలిపారు. క్రీడా డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతులు సరైన సమయంలో శాస్త్రవేత్తల సలహాలతో సాగు చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ డీబీవీ రమణ, జిల్లా వ్యవసాయ అధికారి గీత, సంజీవరెడ్డి, విజయ్‌కుమార్, సుధీర్, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత జూట్ శిక్షణ తరగతులు

కారుణ్య సింధు ఆశ్రమంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న వక్తలు

సైదాబాద్, ఫిబ్రవరి 19 : కరుణశ్రీ సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణానగర్‌లోని కారుణ్య సింధు ఆశ్రమంలో మహిళలకు నిర్వహించిన ఉచిత జూట్ శిక్షణ తరగతులు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆశ్రమ ఆవరణలో జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ చీఫ్ కో ఆర్డినేటర్ ఆర్. లక్ష్మణ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూట్ బ్యాగ్‌ల తయారీలో శిక్షణ పొందిన వారికి ఎంతోగాను ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. శిక్షణ తరగతుల కోసం అవసరమైన కుట్టు మిషన్, కంప్యూటర్, బ్యూటిషన్ వస్తు సామగ్రిని అందజేశారు. కడారి సత్యమూర్తి, కార్యదర్శి పుష్పాల వెంకటేశ్వరరావు, కోశాధికారి సత్యనారాయణ, పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్

వనస్థలిపురం, ఫిబ్రవరి 19 : బంజారాలను చైతన్యం చేసి, జీవన విధానం నేర్పిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ఐఏఎస్ అధికారిణి భారతి లక్పతినాయక్ అన్నారు. సోమవారం హస్తినాపురం డివిజన్ పార్వతమ్మ ఎన్‌క్లేవ్ కాలనీలో నిర్వహించిన సేవాలాల్ 285వ జయంతి కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. సేవాలాల్ చూపిన దారిలో జీవించి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వడ్డ్య వెంకటేశ్‌నాయక్, భిక్షపతినాయక్, జానకీరామ్ నాయక్, శ్రీరామ్, ధంజీలాల్, వసురామ్, కృష్ణ, పాండు, గోపీసింగ్, నారాయణ, బిక్కు, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బంజారాలు